# రికార్డు స్థాయిలో పన్నుల వసూలు

- తాజా పన్నులు రూ.24.10 కోట్లకు రూ.21.01 కోట్ల వసూలు
- పాత బకాయిలు రూ.18.63 కోట్లకు రూ.9 కోట్ల వసూలు
- మార్చి నెలలోనే రూ.12.07 కోట్లు వసూలు


ఏలూరులో పన్ను వసూలుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం


కార్పొరేషన్‌లోని కౌంటర్లలో పన్ను చెల్లిస్తున్న ప్రజలు


పన్ను చెల్లించేందుకు బారులు తీరిన ప్రజలు

**ఏలూరు టౌన్:** ప్రజలపై వడ్డీ భారాన్ని తొలగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేయటంతో పన్ను వసూళ్ల జోరు పెరిగింది. మొండి బకాయిలు సైతం వసూలవుతున్నాయి. నగర మేయర్ షేక్ నూర్జహాన్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. మార్చి మొదటి వారం నుంచీ రెవెన్యూ అధికారులు, సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి వడ్డీ రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తేదీ చివరి రోజు కావటంతో ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద రాత్రి వరకు జనం బారులు తీరారు. ప్రజల సౌకర్యార్థం అధికారులు పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. తాజా పన్నులు రూ.24.10 కోట్ల వసూలుకుగాను మార్చి 31తేదీ నాటికి రూ.21.01 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ.3.09 కోట్లు వసూలు చేయాల్సుంది. మార్చి 31వ తేదీ రాత్రి వరకు పన్నుల వసూలు కొనసాగుతునే ఉందని అధికారులు తెలిపారు. పాత బకాయిలు రూ.18.63 కోట్లకు రూ.9 కోట్ల మేర వసూలు చేశామన్నారు.

**ఒక్క నెలలోనే భారీగా వసూలు**

ఏలూరు నగరంలో ఇంటిపన్ను, ఖాళీ స్థలాల పన్ను, నీటి కుళాయి పన్నులు భారీగా వసూలు చేశారు. మార్చి 1 తేదీ నుంచీ 31 తేదీ వరకు రూ.12.07 కోట్లు పన్నులు వసూలు చేసి రికార్డు సృష్టించారు. ఆస్తి పన్ను రూ.8.99 కోట్లు, ఖాళీ స్థలాల పన్ను రూ.10.27 లక్షలు, నీటి కుళాయి పన్ను రూ.1.53 కోట్లు, నగరపాలక సంస్థ షాపుల అద్దెలు గరిష్టంగా రూ.53.74 లక్షలు చొప్పున రెవెన్యూ అధికారులు స్పెషల్ డ్రైవ్‌తో వసూలు చేశారు.

**మార్చి నెలలో అత్యధిక పన్ను వసూళ్లు ఇవే..**

| | |
|---|---|
| మార్చి 29న | రూ.1.17 కోట్లు |
| మార్చి 30న | రూ.94.53 లక్షలు |
| మార్చి 28న | రూ.90.83 లక్షలు |
| మార్చి 27న | రూ.79.50 లక్షలు |
| మార్చి 25న | రూ.56.09 లక్షలు |
| మార్చి 23న | రూ.41.86 లక్షలు |
| మార్చి 20న | రూ.77.74 లక్షలు |
| మార్చి 15న | రూ.45.89 లక్షలు |
| మార్చి 13న | రూ.40.00 లక్షలు |

### వడ్డీ రాయితీతో పన్నుల వసూలు జోరు



ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి ప్రజలు భారీ ఎత్తున పన్నులు చెల్లించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు భారం లేకుండా వడ్డీ రాయితీ కల్పించటంతో పన్ను చెల్లింపులు మరింత సులువయింది. మార్చి 31వ తేదీ నాటికి సుమారు రూ.21.01 కోట్లు పన్నులు వసూలు చేశారు. మార్చి 31న రాత్రి వరకు ప్రజలు పన్ను చెల్లింపులకు బారులు తీరారు.

– షేక్ నూర్జహాన్, ఏలూరు మేయర్

### పన్నుల వసూళ్లలో వేగం



ఏలూరు కార్పొరేషన్‌లో పన్ను చెల్లింపులపై అవగాహన కల్పించాం. వడ్డీ రాయితీతో ప్రజలపై అదనపు భారం తగ్గింది. ఒక్క రూపాయి కూడా వడ్డీ చెల్లించకుండా పన్ను మాత్రమే చెల్లించే అవకాశం రావటంతో ప్రజలు ఆసక్తి చూపించారు. తాజా పన్నులు సుమారు 80 శాతం వసూలు చేయగా, పాత బకాయిలు సుమారు 46 శాతం వసూలు చేశాం.

– సంక్రాంతి వెంకటకృష్ణ, ఏలూరు కమిషనర్

# పేదల సంక్షేమానికి పెద్దపీట

**ఎమ్మెల్యే ఆళ్ల నాని**


బావిశెట్టివారిపేటలో గడపగడపకు కార్యక్రమంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

**ఏలూరు టౌన్:** పేదవర్గాల సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని, పేదల సంక్షేమానికే పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో 82 వరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వన్‌టౌన్ బావిశెట్టివారిపేట కనకదుర్గమ్మవారి గుడి వద్ద నుంచి నిర్వహించారు. ఎమ్మెల్యే నాని పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రెండో డివిజన్ కార్పొరేటర్ జిన్నూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు సంతోషంగా ఉన్నారంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలవే అన్నారు.

కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రతి నెలా సంక్షేమ పథకాలను అందిస్తూ ఆదుకున్నారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన రీతిలో సంక్షేమ పాలన అందించేందుకు సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన కోరారు. అవ్వా తాతా.. ప్రతి నెలా పింఛన్ అందుతుందా ? అమ్మఒడి పథకం వస్తుందా తల్లీ.. డ్వాక్రా రుణమాఫీ ఆసరా డబ్బులు అందాయా అక్కాచెల్లీ అంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ నాని ముందుకు సాగారు. సాంకేతిక లోపంతో ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వాటిని సరిచేసి అర్హులకు పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, డైరెక్టర్ కోరాడ బాబు, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, బండారు కిరణ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, చిలకపాటి డింపుల్, పొలిమేర దాసు, యర్రంశెట్టి సుమన్, కలవకొల్లు సాంబ, కత్తిరి రామ్మోహనరావు, గునిపూడి శ్రీనివాస్, సుంకర చంద్రశేఖర్, లీగల్‌సెల్ నాయకులు ప్రత్తిపాటి తంబి, ఆచంట వెంకటేశ్వరరావు, దొంగ రామాంజనేయులు, పార్టీ నాయకులు పొలిమేర హరికృష్ణ, జిజ్జువరపు రమేష్, ఇనపనూరి జగదీష్, నున్న కిషోర్, పాలడుగు మురళీశ్యామ్, మోటమఱ్ఱి సదానందం, అమీనా అన్సారి, భోగిశెట్టి పార్వతి, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, ఎంహెచ్‌వో డాక్టర్ మాలతి, పీఓ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పాలనపై విష ప్రచారాన్ని అడ్డుకోండి

**ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


సమావేశంలో పాల్గొన్న మహిళలు

**ఏలూరు రూరల్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తోన్న విష ప్రచారాన్ని అడ్డుకోవాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏలూరు మండలం చాటపర్రులో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు దేశానికే తలమానికమన్నారు. రాష్ట్ర ప్రజల మన్ననలు అందుకుంటున్న పాలనపై టీడీపీ అక్కసు కక్కుతోందని దుయ్యబట్టారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లక్షలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందించామన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా తదితర పథకాలు అందించి ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించడంతో పాటు టీడీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ ప్రసాద్, చాటపర్రు సర్పంచ్ గుడిపూడి రఘు, పార్టీ మండల అధ్యక్షుడు తేనా ఆనంద్, మండల కొండలరావు, రైతు సంఘం చైర్మన్ బొల్లిముంత రామ్మోహనరావు, కోటేశ్వరరావు, నరహరిశెట్టి రాధాకృష్ణ, బేబమ్మ సర్పంచ్‌లు వర్రి లక్ష్మీదుర్గ, బలే నాగప్రసాద్, పత్యాల సునీత, తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఈవీఎం గోదాము తనిఖీ


ఈవీఎం గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

**ఏలూరు (మెట్రో) :** ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ శుక్రవారం తనిఖీ చేశారు. కలెక్టరేట్‌లో ఉన్న ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాడ్ భద్రపరిచే గోదామును రెవెన్యూ శాఖ ఎన్నికల విభాగం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై ఆరా తీశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాడ్ గోదామును తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్టు చెప్పారు. పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాద్, సిబ్బంది కె.లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

### వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


పత్తేబాదలోని నిరాశ్రయుల ఆశ్రమంను సందర్శించిన రాజేశ్వరి

**ఏలూరు (టూటౌన్) :** మున్సిపల్ పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో ఉన్న వృద్ధుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి సూచించారు. స్థానిక పత్తేబాద మున్సిపల్ పట్టణ నిరాశ్రయుల ఆశ్రమాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. పరిసరాల శుభ్రత, వృద్ధులకు అందిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. వృద్ధులతో మాట్లాడారు. నిరాశ్రయం పొందుతున్న వారిలో ఎవరికైనా ఆస్తులు ఉంటే లీగల్ సర్వీస్ అథారిటీ వారికి తెలియజేస్తే వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్యానల్ లాయర్ పుచ్చల వెంకటేశ్వరరావు, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

### అక్రమార్కులపై చర్యలు

**ఏలూరు రూరల్:** చాటపర్రులో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బి.సోమశేఖర్ అన్నారు. స్థానిక జనార్ధనస్వామి చెరువు నుంచి మట్టి తరలించి మెరక చేసిన పొలం వడ్లపట్ల అనురాధకు చెందినదిగా గుర్తించామన్నారు. తరలించిన మట్టి విలువ లెక్కగట్టి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గనులశాఖ సహాయ సంచాలకును కోరామని చెప్పారు. జనార్ధనస్వామి చెరువు పంచాయతీ ఆధీనంలో ఉందన్నారు.

## ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

**ఏసీ బస్సులు..**

| బస్సు రూటు | సమయం | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర) | 21.00 | 30 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర) | 21.00 | 32 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.00 | 39 |
| ఏలూరు - తిరుపతి(ఇంద్ర) | 19.00 | 13 |

**సూపర్ లగ్జరీ**

| బస్సు రూటు | సమయం | సర్వీస్ నంబర్ | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.45 | 4820 | 23 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట | 19.30 | 4796 | 19 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం | 19.45 | 4798 | 16 |
| ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం | 20.15 | 4802 | 19 |
| ఏలూరు -ఈసీఐఎల్ | 22.30 | 4814 | 17 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ | 22.15 | 34820 | 25 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 09.00 | 4794 | 32 |
| ఏలూరు - విశాఖపట్నం | 12.00 | 4840 | 34 |
| ఏలూరు -విశాఖపట్నం | 22.00 | 4838 | 34 |
| ఏలూరు - తిరుపతి | 16.00 | 4830 | 33 |

## కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

| కూరగాయలు | కిలో ధర | కూరగాయలు | కిలో ధర |
|---|---|---|---|
| టమాటాలు | 16 | అరటి కాయ (1) | 05-07 |
| వంకాయలు (గులాబీ) | 20 | చిక్కుడు కాయలు | 40 |
| వంకాయలు (కాంతులు) | 20 | చామదుంపలు | 66 |
| వంకాయలు (తెలుపు) | 20 | ములక్కాడలు | 08-10 |
| బెండకాయలు | 34 | కంద | 46 |
| పచ్చిమిర్చి | 34 | బీట్‌రూట్ | 34 |
| కాకర కాయలు | 40-44 | కీరా దోస | 26 |
| బీరకాయలు | 48 | ఫ్రెంచ్‌బీన్స్ | 96 |
| బీరకాయలు (పందిరి) | 56 | అల్లం | 120 |
| క్యాబేజీ | 20 | కొత్తిమీర (కట్ట) | 18 |
| క్యారెట్ | 30 | పాలకూర | 10 |
| దొండకాయలు | 34 | చుక్కకూర | 10 |
| బంగాళదుంపలు | 20 | తోటకూర | 10 |
| ఉల్లిపాయలు | 20 | గోంగూర | 08 |
| గోరుచిక్కుడు | 44 | పుదీనా | 05 |
| దోసకాయలు | 24-36 | బఠాణి | 60 |
| ఆనబకాయ (1) | 15 | క్యాప్సికమ్ | 66 |
| పొట్లకాయ(1) | 15 | చిలకడదుంప | 28 |

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అబ్బినేని


అబ్బినేని విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు

**ఏలూరు (టూటౌన్):** ఏలూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అబ్బినేని విజయకుమార్ విజయం సాధించారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి. సాయంత్రం 5 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించారు. తుది ఫలితాల అనంతరం బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నికల వివరాలను ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డి.ప్రభాకర్ వెల్లడించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అబ్బినేని విజయ కుమార్‌చ ఉపాధ్యక్షునిగా పి.దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎంఎం నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా నోముల రాములు, కోశాధికారిగా గొర్రెల సతీష్, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా టి.సుబ్బారావు, గ్రంథాలయ కార్యదర్శిగా గుత్తా రోహిణి, మహిళా ప్రతినిధిగా చె.విజయకుమారి ఎన్నికయ్యారు. ఎన్నికల సహాయకులుగా మాండ్రు రాజేంద్ర, ఆల్తి శ్రీనివాస్, సీహెచ్ఎస్ సుధీర్ వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.

### శ్రీవారి సేవలో ఇన్‌చార్జి వైస్ చాన్సలర్


విజయకుమార్‌కు మెమెంటో అందిస్తున్న ఏఈఓ

**ద్వారకాతిరుమల:** ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్రంలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ఎం.విజయకుమార్ శుక్రవారం సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించారు. ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు ఆయనకు చిన వెంకన్న మెమెంటో, ప్రసాదాలను అందజేశారు.

# అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



జనరల్‌బాడీ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఈశ్వరి, చిత్రంలో చంద్రశేఖర్, సభ్యులు

**ఏలూరు టౌన్:** ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఇడా) పరిధిలో పట్టణాలు, నగరాల్లో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించటం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పార్కులు అభివృద్ధి చేసేందుకు నిర్ణయించామని ఇడా చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి అన్నారు. ఏలూరు చంద్రగుప్తా కాలనీలోని ఇడా కార్యాలయంలో శుక్రవారం ఇడా చైర్‌పర్సన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పాలకవర్గం చర్చించి పలు నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ ఇడా పరిధిలోని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 9 మున్సిపాలిటీలు, ఏలూరు కార్పొరేషన్‌లోని వంతెనలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలపై పూలు, మొక్కల కుండీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏలూరు ఆర్ఎంఎస్ కాలనీలో పార్కును అభివృద్ధి చేశామని, పార్కు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఆదర్శనగర్ కాలనీలోని పార్కులో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. దెందులూరు, పూళ్ల గ్రామాల్లోనూ పార్కుల ఏర్పాటుకు పనులు ప్రారంభించామన్నారు. ఏలూరు నగరంలోని పలు కూడళ్లలో గ్రీనరీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. భీమవరం, తణుకు పట్టణాల్లో పార్కులను ఇడా నిధులతో అభివృద్ధికి సమావేశం ఆమోదం తెలిపిందన్నారు. ఇడా పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి స్పష్టంగా కనిపించేలా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఇడా వైస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, పీఓ సురేఖ, ఏపీఓ, జేపీఓ, ఆర్అండ్‌బీ ఎస్ఈ, జిల్లా టూరిజం ఆఫీసర్, ఇడా సెక్రటరీ తదితరులు ఉన్నారు.

### యాదవుల సంక్షేమానికి కృషి


ఎమ్మెల్యే నానిని సత్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

**ఏలూరు (టూటౌన్):** యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఇప్పటికే తమ ప్రభుత్వం బీసీల పక్షపాతిగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. నియోజకవర్గంలోని యాదవుల సంక్షేమానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు కిలారజు బుజ్జి, ఆకుల గంగాధర్, ఏలూరు నగర కమిటీ నాయకులు బొట్టా అజయ్ కుమార్, జంకల సతీష్ కుమార్, బోగ రాజేష్, వియ్యపు సాయి బలరాం తదితరులు పాల్గొన్నారు.

### పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**పెదపాడు:** బాలల భవిత్యకు పోషకాహారంతో ఎంతో ముఖ్యమని, పోషకాహారం తీసుకుంటే బాగా చదవగలుగుతారని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కె.పద్మావతి అన్నారు. పోషకాహార పక్షోత్సవంలో బాగంగా ఐసీడీఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలోని వట్లూరులో జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణులను ఉద్దేశించి ప్రసంగించారు. గర్భిణుల్లో రక్త హీనత నివారణకు పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకొనుట ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు కొరకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషణ పక్వాడాలో బాగంగా అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు.

### నేడు నగరంలో విద్యుత్ సరఫరా నిలుపుదల

**ఏలూరు (ఆర్ఆర్‌పేట):** నగరంలోని పలు ఫీడర్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ టి.శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కట్టా సుబ్బారావు తోట, సెయింట్ ఆన్స్ కళాశాల, న్యూ అశోక్ నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.